KRR GOVERNMENT DEGREE COLLEGE, KODAD

DIST: SURYAPET

A Document

ON

# NSS UNIT-I

# Regular Activities 2018-19

Dr. V. SHEKHAR

PROGRAMME OFFICER

NSS UNIT-I

SRI. M. NAGU

PRINCIPAL & CHAIRMAN

NSS UNIT-I

Edit with WPS Office

## Dt. 10-08-2018

International Youth Day:



## Dt. 13-08-2018

Orientation Programme



Edit with WPS Office

Dt. 14-08-2018

Campus Cleaning:



Dt. 05-09-2018

Teachers’ Day Celebrations:

Edit with WPS Office



Dt. 24-09-2018

NSS Day:




Edit with WPS Office



Dt. 05-10-2018

State Festival Bathukamma Sambaralu

Edit with WPS Office



Dt. 15-11-2018

Edit with WPS Office

Swacch Bharath:




Dt. 01-12-2018

World AIDS Day




Edit with WPS Office

27/6/2018

# ఈనాడు

## మత్తు పదార్థాలతో హింస పెరుగుతుంది: డీఎస్పీ

కోదాడ రూరల్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిసైన యువతలో అనారోగ్య సమస్యలు పెరగడంతోపాటు సమాజంలో హింస పెరుగుతుందని కోదాడ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎంజీయూ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కోదాడ శివారులోని సన ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మత్తు పదార్థాలను రవాణా చేసినా, విక్రయించినా సెక్షన్ 23, 24 ప్రకారం కఠిన శిక్షలు పడతాయన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సీఐ సురేందర్, అనంతగిరి ఎస్సై మంజునాథరెడ్డి, పోతుగంటి నాగేశ్వరరావు, చందా అప్పారావు, రేఖా వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉన్నారు. అంతకు ముందు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

సాక్షి

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా


## డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

కోదాడరూరల్ : యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సనా ఇంజినీరింగ్ కళాశాలలో కేఆర్ఆర్ కళాశాలల ఎన్ఎస్ఎస్, ఎంజీయూ, ఎన్ఐఆర్‌ఎల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాడానికి విద్యార్థి దశే కీలకమని ఈ సమయంలో ఓ లక్ష్యాన్ని ఎన్నుకుని దానికి అనుగుణంగా ముందుకు పోవాలని సూచించారు. ఇటీవల కాలంలో మత్తు పదార్థాల వినియోగం ఎక్కువయ్యిందని,




సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

కొందరు వ్యాపారులు విద్యార్థులను టార్గెట్ చేసుకుని వ్యాపారం చేస్తున్నారని దీనిపై తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా కలిగే అనర్థాలను, ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మత్తుపదార్థాలు, డ్రగ్స్ రవాణా, వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం



సదస్సుకు హాజరైన విద్యార్థులు

అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సీఐ సురేందర్, అనంతగిరి ఎస్ఐ మంజునాథరెడ్డి ... శ్వరావు, చం... శ్రీనివాసులు,

ఆంధ్రజ్యోతి

# భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

## డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

కోదాడటౌన్, జూన్ 26: యువత చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక సనా ఇంజినీరింగ్ కళాశాలలో కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, ఎంజీయూ, ఎన్ఐఆర్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్తు రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత కృషి చేయాలని డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి కోరారు. యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. బంగారు భవిష్యత్తు పునాదులు వేయాల్సిన యువత పెడదారి పట్టడన్నారు. మత్తు పదార్థాలను వినియోగించి పోలీసుల తనిఖీలో తేలితే జైలు శిక్ష ఉంటుందన్నారు.

నిషేధిత మత్తు పదార్థాలను అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ సురేందర్, ఎస్ఐ మంజునాథరెడ్డి, అధ్యాపకులు వి. వెంకటేశ్వర్లు, చందా అప్పారావు, పి. నాగేశ్వర్‌రావు, రేఖ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

23 ఫిబ్రవరి 2019

**సాక్షి**

# సజాస్వామ్యంపై నమ్మకం ఉంచాలి

- కలెక్టర్ అమయ్‌కుమార్
- కోదాడలో 'చునావ్ (ఎన్నికల) పాఠశాల' ప్రారంభం



మాట్లాడుతున్న కలెక్టర్ అమయ్‌కుమార్

కోదాడఅర్బన్ : ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచి దాన్ని అనుసరించడంతోపాటు ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజలకు ప్రశ్నించే హక్కు లభిస్తుందని కలెక్టర్ అమయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కోదాడలోని కొండపల్లి రామచన్ద్రరంగారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న చునావ్(ఎన్నికల)పాఠశాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి నాయకత్వం, మంచి పాలకులు వస్తారన్నారు. తద్వారా దేశం ప్రగతి పథంవైపు పయనిస్తుందన్నారు. ప్రలోభాలకు గురి కావడం అన్నది మనలో ఉన్న బలహీనత అని, అందరూ కలిసికట్టుగా ఉంటే ఎటువంటి ప్రలోభాలు మనదరిచేరవన్నారు. ఒక రోజు వేతనం పోతుందని ఓటు వినియోగించు కోకుంటే మన జీవితమే నష్టపోతుందన్న విషయం ఓటర్లలో కలగాలన్నారు. కళాశాల విద్యార్థులకు సివిల్స్‌కు ఎలా చదవాలనే అంశంపై ఆయన మాట్లాడుతూ సివిల్స్ సాధనపై అవగాహన కల్పించారు. కోదాడ నియోజకవర్గ ఎన్నికల నోడల్ ఆఫీసర్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈవీఎం, వీవీప్యాట్లపై విద్యార్థులకు స్లైడ్ షో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ కిశోర్ కుమార్, ఎంపీడీఓ భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ వీరయ్య, రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు

## ఎన్నికల విధానంపై చైతన్యవంతులు కావాలి: కలెక్టర్



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ అమయ్‌కుమార్

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: ఓటింగ్ విధానంపై యువత చైతన్యవంతులు కావాలని కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన చునావ్ పాఠశాల(ఎన్నికల పాఠశాల) కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. యువత ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కోసం మరుగుదొడ్లను నిర్మించుకుని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వీవీ ప్యాట్‌లపై స్లైడ్‌ల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ చందా రామయ్య, డి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**ఆంధ్రజ్యోతి**

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

» కలెక్టర్ అమయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమయ్‌కుమార్

కోదాడ, ఫిబ్రవరి 22: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని యువతీ, యువకులు ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని చైతన్యవంతం కావాలని కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు ఈవీఎం ఓటింగ్, ఎన్నికల విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలపై ప్రతి ఓటరుకు ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని, దానిని విస్తృత ప్రచారం చేసేందుకు గ్రామ గ్రామానా ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు, ఓటర్లు ఎన్నికల ఓటింగ్ విధానాలపై, ఈవీఎంల, వీవీప్యాట్‌లపై అవగాహన ఉండాలని ఉద్దేశంతోనే విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవీఎంల ఓటింగ్ విధానాలపై గ్రామాల్లో ఓటర్లను చైతన్య వంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Edit with WPS Office